## ఫ్రెండ్స్‌యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

కొణిజర్ల: బహుమతులు అందజేస్తున్న ఫైమా

కొణిజర్ల, జనవరి 13: పల్లిపాడు ఫ్రెండ్స్‌యూత్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పల్లిపాడులో సోమవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు 2021 మిస్సెస్ ఇండియా ఎంఏఏ.ఫర్హా బహుమతులు అందజేజి మాట్లాడారు. మహిళలు ఎందులో కూడా తక్కువ కాదని దానికి నేనే ఉదాహరణ అన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి శీలం వరలక్ష్మీ, మేడా శ్రీలత ద్వితీయ బహుమతి, బాణిశెట్టి లావణ్య తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్‌యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్, బొంతు సమత, నర్వనేని ఆదిలక్ష్మి, ఫ్రెండ్స్‌యూత్ సభ్యులు మేడా మోహన్‌రావు, మేడా నర్సింహారావు, గుత్తా కృష్ణయ్య, పాటి కార్తీక్, గుర్రం అప్పారావు, మేడా మోహన్‌కృష్ణ, మేడా వెంకటేశ్, మేడా యశ్వంత్, ఉపగ్న, దామా సంయోజిత, మహిళలు పాల్గొన్నారు.

**ఐద్వా ఆధ్వర్యంలో..**

సత్తుపల్లిటౌన్: బహుమతులు అందజేస్తున్న ఐద్వా నాయకురాలు

సత్తుపల్లిటౌన్, జనవరి 13: ఐద్వా సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కాకర్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జాజిరి జ్యోతి, వేములపల్లి పుష్పావతి, బండి సత్యావతి, ఆంగోతు చిట్టెమ్మ, లక్ష్మీ, రేఖర, జాజిరి శ్రీనివాస్, రావుల రాజబాబు, వేములపల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

**మహిళా సంఘం ఆధ్వర్యంలో..**

పెనుబల్లి: బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

పెనుబల్లి, జనవరి13: భారత ప్రజాతంత్ర యువజన సమైక్య, మహిళా సంఘం ఆధ్వర్యంలో కేజీ చోడవరంలో ఆదివారం రాత్రి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజే శారు. బహుమతులను అందించిన దాతలు విజయలక్ష్మి ఫ్యాన్సీ పాలగాని ఈశ్వర్, కురివేటి రమేశ్‌బాబుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడిగా కలకోట అప్పారావు, కార్యదర్శిగా భూక్యా ప్రసాద్, మహిళా సంఘ అధ్యక్షురాలు మిట్టపల్లి నాగమణి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బెజవాడ సాయి పాల్గొన్నారు.

**కిండ్లీ రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో..**

ఎర్రుపాలెం, జనవరి13: జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా మండలంలోని బంజర గ్రామంలో కిండ్లీ రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వక్తృత్వ, ముగ్గుల పోటీలు నిర్వహించారు. తొలుత స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు వీ.అనూష, సొసైటీ సభ్యులు కనకవల్లి సత్యనారాయణ, పుల్లారెడ్డి, బెజ్జం రమేష్, నాగరాజు, కృష్ణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతులకు నివాళి అర్పించిన లింగాల, కొండబాల


రామరావు భౌతికకాయం వద్ద నివాళి అర్పిస్తున్న లింగాల, కొండబాల

ఎర్రుపాలెం, జనవరి 13: మండలంలోని కొత్తపాలెం గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు కొట్టే రామారావు, మొలుగుమాడు గ్రామానికి చెందిన ఖరీదు సతీశ్ తల్లి రామేశ్వరమ్మ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు భౌతికకాయాలను సందర్శించి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ శీలం బీఆర్ఎస్ నాయకులు శేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కృష్ణారావు, కొండేపాటి సాంబశివరావు, కత్తి మోహన్‌రావు, రవి, బాబురావు, సాంబశివరావు, వెంకట్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలి

వైరాటౌన్, జనవరి 13: ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు వర్తింజేయాలని, పేదలందరికీ జాబ్‌కార్డులు ఇచ్చి రూ.12వేలు ఇవ్వాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. డివిజన్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రేచర్లబజార్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఎంను ఆదరించాలని, భవిష్యత్ పోరాటాలకు సహకరించాలన్నారు. నాయకులు సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, గుడిమెట్ల మోహన్‌రావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, గుమ్మా నర్సింహారావు, మాడపాటి మల్లికార్జున్, మాడపాటి వెంకటి, అమరనేని కృష్ణ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ల పంపిణీ

తిరుమలాయపాలెం, జనవరి, 13: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని జల్లేపల్లిలో సోమవారం వీరన్న యువసేన యూత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పోట్ల జగదీశ్, మట్ట హనుమంతరావు, పోట్ల నాగేశ్వరావు, అల్లి సురేశ్, ప్రసాద్, ఇండ్ల రమేశ్, తనయ్, ప్రకాశ్, అశోక్ పాల్గొన్నారు.

## సాలెబంజరలో కబడ్డీ, ఖోఖో పోటీలు

కొణిజర్ల, జనవరి 13: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని సాలెబంజరలో సోమవారం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా మంచి పేరు ప్రతిష్ఠలు సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా ఉపేందర్, అఖిల భారత రైతుకూలీ సంఘం నాయకులు షేక్ ఖాసీం, పఠాన్ ఖాసింఖాన్, బంటు లచ్చన్న, రాజు, రమేశ్, సైదా, ప్రవీణ్, ఈశ్వర్, శివ, బాలరాజు, డీ.రాజేశ్, బీ.కుమారస్వామి, సాగర్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఎర్రుపాలెం, జనవరి 13: మండలంలోని రామన్నపాలెం జడ్పీహెచ్ఎస్‌లో 1993 బ్యాచ్‌కు చెందిన కొత్తపల్లి సుధీర్ గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మృతుడి నాటి స్నేహితులు రూ.65 వేలు మృతుడి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో గోపిరెడ్డి కృష్ణారెడ్డి, పీవీ.శివారెడ్డి, సీహెచ్.వీరయ్య, పీ.రామారావు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

# అర్హులకే ప్రభుత్వ పథకాలు

- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- నాలుగు పథకాలకు రూ.45వేల కోట్లు
- పథకాల అమలు సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, తుమ్మల, పొంగులేటి హాజరు

మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పక్కన మంత్రులు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు

మామిళ్లగూడెం, జనవరి 13: ప్రభుత్వ పథకాలను అర్హులకే అందించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల తదితర పథకాలపై ఖమ్మం, భద్రాద్రి జిల్లాల ఉన్నతస్థాయి సమీక్షను ఖమ్మం కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26 నుంచి అమలుచేయబోతున్నన్న ఈ నాలుగు పథకాలకు దాదాపు రూ.45 వేల కోట్ల నిధులను ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలను భాగస్వామ్యం చేయాలన్నారు. లబ్ధిదారుల వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ప్రతి గ్రామంలోనూ ప్రదర్శించాలన్నారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమట్టిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ పథకాలను చేర్చాలని సూచించారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో భారీగా నిధులు ఖర్చు చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సాగుకు యోగ్యంకాని భూములకు పెట్టుబడి సహాయం ఉండదని స్పష్టం చేశారు. వ్యవసాయేతర భూములకు రైతుభరోసా వర్తించదని తేల్చిచెప్పారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 26 నుంచి ఈ నాలుగు నూతన పథకాలను అమలు చేస్తామన్నారు. ఎంపీ రఘురామరెడ్డి మాట్లాడుతూ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను కోరారు. ఖమ్మం, భద్రాద్రి కలెక్టర్లు ముజమ్మిల్‌ఖాన్, జితేశ్ వి పాటిల్ మాట్లాడుతూ.. ఈ పథకాల అమలు కోసం జనవరి 24లోపు సర్వ సిద్ధం చేస్తామన్నారు. ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, రాందాస్‌నాయక్, మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ శ్రీజ, ఐటీడీఏ పీవో రాహుల్, సీపీ సునీల్‌దత్, ఎస్పీ రోహిత్‌రాజ్, మేయర్ నీరజ, అధికారులు పాల్గొన్నారు.

**సాగునీటి సరఫరా పనులకు ప్రాధాన్యం: డిప్యూటీ సీఎం**

ఖమ్మం, జనవరి 13: సాగునీటి సరఫరా పనులకు ప్రాధాన్యమివ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో రూ.66.33 కోట్లతో నిర్మించనున్న మంచుకొండ చిన్నతరహా ఎత్తిపోతల పథకం ఆన్‌లెఫ్ట్ బ్యాంక్ ఆఫ్ ఎన్ఎస్‌పీ ఎల్‌బీసీ కాలువ నిర్మాణ పనులకు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా 2,400 ఎకరాలకు పైగా సాగునీరు అందుతుందన్నారు. రాబోయే వానకాలం సీజన్ నుంచి మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు సరఫరా చేస్తామన్నారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తి చేసి ఉమ్మడి జిల్లాలో 10 నియోజకవర్గాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందిస్తామన్నారు.

**రేషన్ కార్డులు లేకున్నా ఇండ్లు ఇస్తాం: మంత్రి పొంగులేటి**

కూసుమంచి, జనవరి 13: రాష్ట్రంలో రేషన్ కార్డులు లేకున్నా ప్రభుత్వం పేదలకు ఇండ్లు ఇస్తుందని, తొలివిడతలో ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల నిర్మాణం చేపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం కూసుమంచిలో తొలిసారిగా రూ.5 లక్షలతో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని మంత్రి, ఎంపీ రఘురాంరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ నెల 26న పేదలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాలుగు పథకాలకు శ్రీకారం చూడతారని అన్నారు. కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ వెంకటరెడ్డి, ఆర్డీ నర్సింహరావు, అధికారులు, క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తంబూరి దయాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, నాయకులు స్వర్ణకుమారి, మల్లారెడ్డి, రవికుమార్, శివరామకృష్ణ, గోపాల్‌రావు, బాలకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్బారావు, రాంరెడ్డి, భద్రయ్య, ఉపేందర్, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఏఎంసీ పాలకవర్గం ఖరారు

**చైర్మన్‌గా యరగర్ల హనుమంతరావు, వైస్ చైర్మన్‌గా రమేశ్**

హనుమంతరావు

రమేశ్

ఖమ్మం వ్యవసాయం, జనవరి 13: ఎట్టకేలకు ఏడాది తరువాత ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఖరారైంది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా యరగర్ల హనుమంతరావు, వైస్ చైర్మన్‌గా తల్లాడ రమేశ్ ఎంపికయ్యారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా బానోత్ రమేశ్, రెంటాల ప్రసాద్, వడ్లమూడి శైలజ, వెంగిళ్ల బాబురావు, షేక్ లతీఫ్, తమ్మినేని నాగేశ్వరరావు, అంగడాల నర్సింహారావు, చెరుకూరి సీతారాములు, అంగోత్ చిట్టిబాబు, బాణోత్ భీమానాయక్, మొర్రిమేకల నాగేశ్వరరావు, బోజెడ్ల సత్యనారాయణ నియమితులయ్యారు. అలాగే, వీరితోపాటు వీ వెంకటాయపాలెం సొసైటీ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, కేఎంసీ మేయర్ కూడా డైరెక్టర్లుగా కొనసాగనున్నారు. ఈ పాలకవర్గం రెండేళ్లపాటు కొనసాగనుంది.

## రేషన్ షాపు డీలర్ల సమస్యలు పరిష్కరించాలి


డిప్యూటీ సీఎం భట్టికి వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్స్ అసోసియేషన్ నేతలు

మధిర, జనవరి13: రేషన్ షాపు డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు డీలర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం వినతిపత్రాన్ని అందించారు. మల్లు భట్టి ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనను రేషన్‌డీలర్లు కలుసుకొని వినతిపత్రాన్ని అందించారు. భట్టిని కలిసిన వారిలో రేషన్‌షాపు జిల్లా ఉపాధ్యక్షుడు బంధం అచ్చుయ్య, మండల అధ్యక్షుడు తోట లింగయ్య, కోలా వెంకటేశ్వర్లు, అశోక్‌కుమార్, రామారావు తదితరులు ఉన్నారు.

కూసుమంచి: భోగి మంటల వేడుకల్లో మంత్రి పొంగులేటి ఆయన సతీమణి, ఎంపీ రఘురాంరెడ్డి, కారేపల్లిలో యువత, మహిళల సందడి, తిరుమలాయపాలెం: సుబ్లేడులో భోగి మంటల వద్ద యువకులు

వేంసూరు: భోగి మంటల వద్ద ప్రజలు

## జిల్లాలో 'భోగి' సందడి

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భోగి పండుగ సందడి నెలకొంది. ప్రతి ఇంటిలోనూ సంబురాలు అంబరాన్నంటాయి. విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాల కోసం హైదరాబాద్ సహా పలు పట్టణాల్లో నివాసం ఉంటున్న జిల్లా వాసులు.. సంక్రాంతి పండుగ కోసం సొంతూళ్లకు చేరుకున్నారు. ప్రజా రవాణా సాధనాల్లోనూ, సొంత వాహనాల్లోనూ ఇంటికి చేరుకున్న తమ వారికి కుటుంబ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలు సహా అయిన వారి మధ్య చిన్నారులు ఆనందంగా గడిపారు. తమ జన్మస్థలాలను, పుట్టి పెరిగిన జాడలను కళ్లారా చూసుకుంటూ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఇక సోమవారం వేకువ జామునే భోగి మంటలు వేసి సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. భోగి మంటల్లో నీటిని కాగించి చిన్నా పెద్దా తలంటు స్నానాలు చేశారు. రేగిపళ్లతో పిల్లలకు స్నానం చేయించారు. అనంతరం వారిని ఆశీర్వదించారు. తరువాత పిల్లలు పతంగుల ఆటల్లోనూ, పెద్దలు పిండివంటల తయారీలోనూ నిమగ్నమయ్యారు. కొత్తగా వివాహాలు జరిపించిన వారి ఇళ్లల్లో.. కుమార్తెలు, కొత్త అల్లుళ్లతో సంబురాలు, సందడి వాతావరణాలు నెలకొన్నాయి.

- నమస్తే నెట్‌వర్క్

కారేపల్లి: పిండివంటలు చేస్తున్న మహిళలు

మధిర: భోగిమంటలు వేసి సంబురాలు జరుపుకుంటున్న ప్రజలు, ఖమ్మం రూరల్: కోడిపందేలకు బయలుదేరుతున్న ప్రజలు, సత్తుపల్లి : భోగి మంటల వద్ద యువకుల సందడి

## నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం దహనం


మార్కెట్ విధాన పత్రాన్ని దహనం రైతు సంఘం నాయకులు

వైరాటౌన్, జనవరి13: రైతునేత జగ్జత్‌సింగ్ దల్లేవాల్‌కు మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రాన్ని సోమవారం వైరాలోని సుందరయ్యనగర్ బ్రాహ్మణపల్లిలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు భోగి మంటల్లో దహనం చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, నాయకులు పైడిపల్లి సాంబశివరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మూలంగా వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షోభంలో ఉన్నారని అన్నారు. రైతులు ఐక్యంగా నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం రద్దు కోసం పోరాటాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బొంతు సమత, యనమద్ది రామకృష్ణ, తోట నాగేశ్వరరావు, రుద్రాక్షల నర్సింహచారి, వడ్లమూడి మధు, తోట కృష్ణవేణి, మల్లెంపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

రఘునాథపాలెం, జనవరి 13: అఖిల భారత యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఖమ్మంలోని రామకృష్ణ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగింది. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు మేకల మల్లిబాబుయాదవ్, జిల్లా అధ్యక్షుడు చిలకల వెంకటనర్సయ్య హాజరై ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సమస్యలు పరిష్కారం కోసం యాదవులు ఐక్యతతో పోరాడాలని పిలుపునిచ్చారు. నాయకులు అల్లిక అంజయ్య, చంద్రకాని గట్టయ్య, మేకల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కరుణగిరి ప్రాంతంలో అర్ధరాత్రి హైడ్రామా..

**అన్నా చంపేస్తున్నారంటూ వాయిస్ మెసేజ్**

**అన్న కోసం వెళ్లి అదృశ్యమైన తమ్ముడు**

**పోలీసులు గాలించినా లభించని సంజయ్ జాడ**


సంజయ్ కుమార్

ఖమ్మం రూరల్, జనవరి 13 : 'అన్నా నన్నెవరో చంపేస్తున్నారు. ఓ అమ్మాయిని కూడా చంపేశారు' అంటూ ఓ యువకుడు ఆర్తనాదాలు చేస్తూ అదృశ్యమైన ఘటన ఆదివారం అర్ధరాత్రి మండలంలో చోటు చేసుకుంది. బాధితుడి కుటుంబ సభ్యులు, రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరుణగిరి ప్రాంతంలోని రాజీవ్ గృహకల్పలో పండెపు హనుమంతరావు, మమత దంపతులు కొన్నేళ్లుగా బ్లాక్ నెంబర్ 18, ఇంటి నెంబర్ 104లో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు జ్ఞానమయి, సంజయ్‌కుమార్ ఉన్నారు. తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటుండగా.. కొడుకులు హైదరాబాద్‌లో సాఫ్‌వేర్‌కు సంబంధించిన కోర్సు నేర్చుకుంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం చిన్న కొడుకు సంజయ్‌కుమార్ సంక్రాంతి పండుగకు ఇంటికి వచ్చాడు. పెద్ద కొడుకు జ్ఞానమయి హైదరాబాద్ నుంచి రాత్రి ఖమ్మం బయలుదేరాడు. అర్ధరాత్రి 1.30 నిమిషాలకు అన్నను ఇంటికి తీసుకురావడానికి తమ్ముడు సంజయ్ ఇంటి నుంచి బైక్‌పై బయలుదేరాడు. రాత్రి 1.40 నిమిషాలకు తమ్ముడు సంజయ్ అన్నకు ఫోన్ చేసి.. 'అమ్మా చికెన్ షాపు వద్ద నన్ను ఆటో ఢీకొట్టింది' అని వాయిస్ మెసేజ్ పంపించాడు. దీంతో నువ్వు అక్కడే ఉండు. నేను వస్తున్నా అని అన్న చెప్పిన మరో పది నిమిషాల వ్యవధిలో 'ఆటోలో ఓ అమ్మాయిని చంపేశారు. అందులో నలుగురు ఉన్నారు. నన్నూ కొడుతున్నారు. సాగర్ కాల్వ వద్ద చంపేస్తున్నారు అని విలపిస్తూ' మరోసారి వాయిస్ మెసేజ్ పంపించాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు సాగర్ కట్టపై రోడ్డుకు ఇరువైపులా వెతుక్కుంటూ వెళుతూ కాల్వ కట్టకు చేరారు. అయితే అక్కడ మోటర్ సైకిల్ మాత్రమే కనిపించింది. సంజయ్ సెల్ స్విచ్ఛాఫ్ కావడంతో చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకుండాపోయింది. దీంతో రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సంజయ్ గల్లంతుపై తండ్రి హనుమంతరావు ఫిర్యాదు చేశాడు. రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ ముష్కారాజ్‌లు తమ సిబ్బందితో కలిసి పరిసర ప్రాంతాల్లో వెతికినా సంజయ్ ఆచూకీ లభించలేదు.

**అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవాలి.. కరుణగిరివాసుల డిమాండ్**

కొన్నేళ్లుగా రాజీవ్ గృహకల్ప, రాజీవ్ స్వగృహ, సాగర్ కాల్వ కట్ట ప్రాంతాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మరాయని, వీటికి అడ్డుకట్ట వేయాలని కరుణగిరివాసులు డిమాండ్ చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు సాగర్ కాల్వ కట్ట ఏరియాలోని చెట్లపొదలు, కాల్వ ఏరియాలో ఇతర ప్రాంతాల నుంచి అనేక మంది వచ్చి మద్యం సేవిస్తున్నారని ఆరోపించారు. మరికొందరు ఆడవాళ్లను సైతం వెంట తీసుకొస్తున్నారని, కాల్వ ఏరియాలో ఎక్కడ చూసినా మద్యం బాటిళ్లు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. రాత్రివేళ రాజీవ్ స్వగృహ ఏరియా లో గంజాయి బ్యాచ్‌లు నిత్యం సంచరిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోతున్నారు. పోలీసులు పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## టిప్పర్ ఢీకొని యువకుడి మృతి

మధిర, జనవరి 13: మధిర పట్టణంలోని ఎస్సీకాలనీకి చెందిన కొమ్ము దుర్గాప్రసాద్, అజయ్ కలిసి సోమవారం ద్విచక్ర వాహనంపై ఇంటి వద్ద నుంచి బయ్యారం గ్రామానికి వెళ్తుండగా మడుపల్లి సమీపంలో గల చెరువు కట్ట వద్ద టిప్పర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దీంతో కొమ్ము దుర్గాప్రసాద్ (18) అక్కడికక్కడే మృతిచెందగా, అజయ్‌కు తీవ్రగాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మధిర పట్టణ ఎస్సై సంధ్య ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

బోనకల్లు, జనవరి 13: ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. చింతకాని– బోనకల్లు రైల్వేస్టేషన్ల మధ్య 40 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి రైలు నుంచి ప్రమాదవశాత్తు కిందపడి మృతిచెందినట్లు ఖమ్మం జీఆర్‌పీ ఎస్సై పీ.భాస్కర్ తెలిపారు. మృతుడి తలకు బలమైన గాయం కావడం వల్ల మృతిచెంది ఉంటాడని, అతని వద్ద ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ మార్చురిలో భద్రపరిచినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాల కోసం 8712658589 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్రగాయాలు

బోనకల్లు, జనవరి 13: ట్రాక్టర్ ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన ఘటన చింతకాని మండలంలోని పాతర్లపాడు సమీపంలో సోమవారం చోటు చేసుకున్నది. బోనకల్లు మండలం గోవిందాపురం–ఎల్ గ్రామం నుంచి చింతకాని మండలం పాతర్లపాడు వరకు రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ పనుల్లో భాగంగా ట్రాక్టర్ డ్రైవర్ వెంగళ నవీన్‌కు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ స్టార్ట్ కావడంతో కిందపడిపోవడంతో తలకు తీవ్రగాయాలుకాగా ఎడమ కాలు విరిగిపోయింది. క్షతగాత్రుడిని 108లో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

## ఖమ్మం నేత్రనిధికి నేత్రదానం

పెనుబల్లి, జనవరి 13: మండల పరిధిలోని ఎడ్లబంజర గ్రామానికి చెందిన విప్పిరిశెట్టి లక్ష్మయ్య ఆదివారం రాత్రి ఆకస్మికంగా మృతిచెందారు. వారి కుమారులు వెంకటేశ్వర్‌రావు, శివకుమార్ తమ తండ్రి లక్ష్మయ్య కళ్లదానం చేసేందుకు ముందుకొచ్చారు. శ్రీరాజసాయిమందిర నిర్వాహకులకు తెలపగా ఖమ్మం నుంచి నేత్రనిధి టెక్నీషియన్ అంబేద్కర్ ఎడ్లబంజర వచ్చి నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా శ్రీరాజ సాయిమందిరం చైర్మన్ విజయనరసింహారెడ్డి మృతుడి కుటుంబసభ్యులను అభినందించారు.